epaper.samayamdaily.net APTEL/2006/18267

SAMAYAM

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 132 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 13 మార్చి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## ఇంధన కొరత లేదు



- తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి
- లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన
- ఎన్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం


4



## 16నుంచి ఒంటిపూట బడులు

- విద్యాశాఖ ఉత్తర్వుల జారీ

02



## 14 నుంచి పదో తరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

03

## పెరుగుతున్న ఎండల తీవ్రత

- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

02



## మోదీజీ.. ఎల్‌పీజీ!

గ్యాస్ కొరతపై పార్లమెంటు దద్దరిల్లింది

మకరద్వారం వద్ద విపక్ష ఎంపీల ప్రదర్శన

పొయ్యిలు ప్రదర్శించి వినూత్న నిరసన

4







# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

## మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి

- హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

2

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు.

## అసెంబ్లీలో ప్రస్తావిస్తా..



ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబో మని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటా నికి బీఆర్ఎస్ అండగా అంటుం దని, అసెంబ్లీ వేది కగా నిలదీ స్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపో వడానికి కారణం డబ్బు లు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫి కేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూ చర్ సిటీ కోసం లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

3



# అంగీకరించాల్సిందే

## అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్దానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తిం చాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి.

మిగతా 4 లో



త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధనలో

## పోలీస్ శాఖ పాత్ర కీలకం

- దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో కమర్షియల్

## సిలిండర్ల కొరత

నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు

2

ఉస్మానియా విశ్వవిద్యాలయం

## తెలంగాణకు ఐకాన్

1000 కోట్లతో అభివృద్ధికి రూట్ మ్యాప్

నిధులు మంజూరు చేయడం అభినందనీయం

ముఖ్యమంత్రికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు



**హైదరాబాద్, మార్చి 12 :** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్‌గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మనకెంతో గర్వకారణమని ఆయన చెప్పారు. ఇంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తాను కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు.

మిగతా 2 లో

## గెలిచే వరకే..



ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతిని ధులేనని పేర్కొన్నారు. మంచి కార్య క్రమాలను ప్రోత్సహించేం దుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

3

# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

## హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సీఎం

**హైదరాబాద్, మార్చి 12:** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.



# ఓయూ తెలంగాణకు ఐకాన్



మొదటి పేజీ తరువాయి

గురువారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్-26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల భర్తీ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. ఇంజినీరింగ్ విభాగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి, దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు ప్రాజెక్టుల నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా వాటి భద్రత,నిర్వహణ బాధ్యతలు కుడా ఇంజినీర్లకు ఉంటాయన్నారు. నిర్మాణ్-26 వంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులకు పరిశోధన,సృజనాత్మక తాను పెంపొందించే వేదికలని ఆయన చెప్పారు. మన నిర్మాణాలు కేవలము కట్టడాలకే పరిమితము కాకుండా ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు దోహద పడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు.

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

- పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్, మార్చి 12:** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు. జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఎఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

## నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి12:** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో మైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.



# కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్

## లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్

## హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు

**హైదరాబాద్,మార్చి12:** హైదరాబాద్ కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి నటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. మల్టీప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులర్పించారు. 'అల్లు సినిమాస్'లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను వీక్షించారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, క్రిష్, నందినిరెడ్డి, పలువురు నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. 'అల్లు సినిమాస్'లో నాలుగు స్క్రీన్లు ఉండగా.. స్క్రీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఇది ఆసియాలోనే అతి పెద్దదిగా 75 అడుగులు ఉంటుంది. ఉగాది సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాలు ప్రదర్శన ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి 'బుక్ మై షో' వేదికగా బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.అంతకుముందు గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది.

# 16 నుంచి ఒంటిపూట బడులు

## ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ

**హైదరాబాద్, మార్చి 12:** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యధావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

**హైదరాబాద్, మార్చి 12:** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మరింత వేడెక్కిస్తున్నాయి. ఉదయం 8 గంటలకే సూరీడు సుర్రుమంటున్నాడు. రాయలసీమ, గోదావరి జిల్లాల్లో ఎండలు తీవ్రం అవుతున్నాయి. తెలంగాణతో పాటు హైదరాబాద్ నగరంలో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలతో నగర ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం 40-42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి రాకుండా చూసుకోవాలి. రోజుకు తప్పని సరిగా నాలుగు లీటర్ల నీరు తాగితే డీహైడ్రేషన్ నుంచి బయట పడవచ్చు. పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా పలుచని నూలు వస్త్రాలు ధరింపజేయాలి.ఉదయం 9 గంటలకే ఎండ వేడిమి అధికం కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అతి ముఖ్యమైన పని ఉంటేనే బయటకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండల నుంచి రక్షణ పొందేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి వైద్యులు సూచిస్తున్నారు. ఈ ఎండాకాలంలో మనుషులతో పాటు, పశవులకు కూడా ఆరోగ్య చర్యలు అవసరమని సూచిస్తున్నారు. ఎండను తాళలేక కొందరు ఎక్కువ సార్లు స్నానం చేయడం మంచిది కాదు. శరీరం బలహీనపడుతుంది. ఒక్కోసారి శరీరం ఉష్ణోగ్రతలు ఉండాల్సిన దానికంటే దిగువకు పడిపోతాయి. దీంతో స్పృహకోల్పోవడం, ఒక్కోసారి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డీహైడ్రేషన్‌కు గురికుండా ఉండేందుకు ఎక్కువ సార్లు నీరు తాగాలి. బయటకు వెళ్లేవారు వెంట మంచి నీరు తీసుకెళ్లాలంటున్నారు. దాహార్తిని తీర్చేందుకు పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు, శీతల పానీయాలు తాగడం ఆరోగ్యానికి మంచిది. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ముఖ్యమైన పనులపై బయటికి వెళ్లేవారు తప్పని సరిగా తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వేసుకొని వెళ్లాలని, పాదరక్షలు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# చిరంజీవికి ఆహ్వానం



**హైదరాబాద్,మార్చి12:** తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక కోరారు. అలాగే గద్దర్ అవార్డును స్వీకరించాల్సిందిగా అభ్యర్థించారు. గురువారం మెగాస్టార్ చిరంజీవి వీరు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు' ను స్వీకరించాల్సిందిగా వారు చిరంజీవిని సాదరంగా ఆహ్వానించారు. మార్చి 19, హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా జరగనున్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి విచ్చేసి, ఈ గౌరవాన్ని అందుకోవాలని వారు కోరారు.



# బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

## స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం

### తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మార్చి 12:** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్పటికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# 14 నుంచి పదోతరగతి పరీక్షలు

## ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

**హైదరాబాద్, మార్చి 12:** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

**యాదాద్రి,మార్చి12:** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

- ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి12:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్టాల్లో్ర వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమీషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

# గెలిచే వరకే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధి

## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

### ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు



**ఖమ్మం,మార్చి12 :** ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశర చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మ్యూజ్ జలసంధి నుంచి భారత్‌కు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక



**ముంబై, మార్చి 12:** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మ్యూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మ్యూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మ్యూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మ్యూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మ్యూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మ్యూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మ్యూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

# ఆరులక్షల టన్నులు యూరియా కేటాయించండి

## కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్, మార్చి 12 :** ఈ ఏడాది ఖరీఫ్ కోసం ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలలకు.. ఆరు లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఏప్రిల్, మే, జూన్‌కు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో వెల్లడించారు. ఖరీఫ్ ప్రారంభానికి రాష్ట్రంలో సుమారు 50 వేల టన్నుల ప్రారంభ నిల్వలు మాత్రమే ఉండే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో 70 శాతం పంటలు ఖరీఫ్ సీజన్‌లోనే సాగవుతాయని మంత్రి తుమ్మల వివరించారు. జులై, ఆగస్టులలో యూరియా డిమాండ్ గరిష్ఠంగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. నెలకు సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని తెలిపారు. ఎరువుల పంపిణీ పారదర్శకతకు యూరియా యాప్ తీసుకొచ్చినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు.





సంపాదకీయం

## ధాన్యం ఎగుమతి-దిగుమతులపై
# సమీక్ష అవసరం

ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న రాజకీయ, ఆర్థిక పరిణామాలు వ్యవసాయ రంగంపైనా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యంలో అనిశ్చితి పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఎగుమతులు, దిగుమతులు మందగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భాన్ని భారత్ తన వ్యవసాయ విధానాన్ని పునఃసమీక్షించుకునే అవకాశంగా ఉపయోగించుకోవాలి.

భారత్ ఒకప్పుడు ఆహార ధాన్యాల్లో స్వావలంబన సాధించిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ ఇటీవల కాలంలో పప్పు ధాన్యాలు, నూనె గింజలు వంటి పంటల విషయంలో విదేశీ దిగుమతులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో దేశీయంగా రైతులు పండిస్తున్న పంటలకు సరైన ధరలు లేకపోవడం, ప్రభుత్వ కొనుగోళ్లు సరిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

తెలంగాణలో శనగ, మక్కజొన్న వంటి పంటలకు డిమాండ్ తగ్గిపోవడం రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా శనగ కొనుగోళ్లపై ప్రభుత్వ స్పష్టత లేకపోవడంతో రైతులు అనిశ్చితిలో ఉన్నారు. కనీస మద్దతు ధర ప్రకటించినా, కొనుగోలు కేంద్రాలు సమయానికి ఏర్పాటు కాకపోవడంతో రైతులు తమ పంటలను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు విక్రయించాల్సి వస్తోంది. పంట పెట్టుబడుల కోసం తీసుకున్న అప్పులు తీర్చాల్సిన రైతులకు ఇది మరింత భారంగా మారుతోంది.

ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశీయంగా పండుతున్న పంటలను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. ఆహార ధాన్యాలను సమగ్రంగా సేకరించి ప్రజలకు సరసమైన ధరల్లో అందించే విధంగా పక్కా ప్రణాళిక అవసరం. అలాగే నూనెలు, పప్పు ధాన్యాల దిగుమతులపై పునరాలోచన చేయడం ద్వారా దేశీయ రైతులకు రక్షణ కల్పించాలి.

ఇటీవలి బడ్జెట్‌లలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కాకపోవడం కూడా ఆందోళనకరమే. ధరల స్థిరీకరణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం రైతుల సమస్యలను మరింత పెంచుతోంది. మరోవైపు వివిధ పంటల కొనుగోళ్లలో నిర్లక్ష్యం కనిపించడం వల్ల రైతులు మార్కెట్ దయపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇక నకిలీ విత్తనాలు, అధిక ధరలకు అమ్ముతున్న పురుగుమందులు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. విత్తనాలు మొలకెత్తకపోయినా లేదా సరైన దిగుబడి రాకపోయినా రైతులకు సరైన నష్టపరిహారం అందే విధంగా చట్టాలు కచ్చితంగా అమలులో ఉండాలి. పంటల బీమా పథకాలు కూడా రైతులకు నిజమైన భరోసా కల్పించేలా పారదర్శకంగా అమలు కావాలి.

దేశంలో పండుతున్న పంటలకు సరైన ధరలు లేకపోవడం, అదే సమయంలో సాధారణ ప్రజలకు నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అందడం ఒక విరుద్ధ పరిస్థితి. ఈ విరుద్ధతను తొలగించడానికి సమగ్ర వ్యవసాయ విధానం అవసరం.

దేశీయ పంటలను ప్రోత్సహించడం, రైతుల నుంచి సరైన ధరలకు కొనుగోలు చేయడం, ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే వ్యవసాయ రంగాన్ని రక్షించగలం. రైతు బలపడితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుకే ఇప్పుడే ఎగుమతులు, దిగుమతులు, ధరలు, రైతు రక్షణ అంశాలపై సమగ్రంగా సమీక్షించి స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించడం అత్యవసరం.




# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు




**టెహ్రాన్, మార్చి 12:** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవాలని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# 'మోదీజీ.. ఎల్‌పీజీ!'

- గ్యాస్ కొరతపై పార్లమెంటు దద్దరిల్లింది
- మకరద్వారం వద్ద విపక్ష ఎంపీల ప్రదర్శన
- పొయ్యిలు ప్రదర్శించి వినూత్న నిరసన




**న్యూఢిల్లీ, మార్చి 12:** 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోదీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురవుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్ధాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

# కాశ్మీర్ మాజీ సీఎంపై హత్యాయత్నం

- తృటిలో తప్పించుకున్న ఫరూక్ అబ్దుల్లా
- తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు



**జమ్ము, మార్చి 12:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. ఇక, భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఉప ముఖ్యమంత్రి ఛౌదరి పేర్కొన్నారు.

# దేశంలో ఇంధన కొరత లేదు

- తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి
- లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన
- ఎన్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం



**న్యూఢిల్లీ, మార్చి 12:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఇంధన కొరతపై నెలకొన్న ఆందోళనల మధ్య కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి కొరత లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లోక్‌సభలో జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ భారత్ వద్ద తగినన్ని క్రూడ్ ఆయిల్ నిల్వలు ఉన్నాయని, దేశీయ రిఫైనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయన్నారు. ప్రజలు వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ తన ముడి చమురు అవసరాల కోసం భద్రమైన సరఫరా మార్గాలను ఏర్పాటు చేసుకుందని చెప్పారు. హర్మూజ్ జలసంధి సంక్షోభం భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపలేదని మంత్రి తెలిపారు. అంతేకాకుండా ప్రత్యామ్నాయ సరఫరా మార్గాల ద్వారా ఎల్‌ఎన్‌జీ కార్గోలు భారత్‌కు వస్తున్నాయని చెప్పారు. దేశంలో గృహాలు, పరిశ్రమలకు అవసరమైన ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. దేశీయ రిఫైనరీలకు ఇచ్చిన సూచనల మేరకు గత ఐదు రోజులలో ఎల్‌పీజీ ఉత్పత్తి సుమారు 28 శాతం పెరిగినట్లు మంత్రి వెల్లడించారు. గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యతనిస్తూ సరఫరా చేస్తున్నామని తెలిపారు. సిలిండర్ బుకింగ్ వ్యవస్థపై కూడా మంత్రి వివరించారు. నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధితో సరఫరా నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశంలో వినియోగిస్తున్న ఎల్‌పీజీలో సుమారు 60 శాతం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి అవుతున్నప్పటికీ సరఫరా వ్యవస్థపై ఎలాంటి ప్రభావం లేదన్నారు. ఇదిలా ఉండగా చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ "ఎప్‌స్టీన్ ఫైల్స్" అంశాన్ని ప్రస్తావించడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. అనంతరం ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి రాహుల్ గాంధీ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎలాంటి సంక్షోభం వచ్చినా దేశంలో ఇంధన సరఫరా నిలకడగా కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు.



# కాలుష్య నివారణకు చర్యలు

**జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు**

**తిరుపతి,మార్చి12:** కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. మంగళం 1, 2 డిపోలుగా విభజించి 50చొప్పున బస్సుల నిర్వహణ బాధ్యతలను వేర్వేరు ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. తొలివిడతగా నాలుగునెలల్లో 50 ఈకా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. వీటికి పినాకిల్ ఈ-మొబిలిటీ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. తాజాగా మంగళం డిపోకే మరో 50బస్సులు కేటాయించడంతో ఆ డిపో పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్‌గా మారనుంది. దాంతో బస్సుల కొనుగోలు, మౌలికసదుపాయాల ఏర్పాట్లకు నిధుల కేటాయింపుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భరిస్తాయి. ఈ క్రమంలో మంగళం డిపో నిర్వహణ బాధ్యతల నుంచి ఆర్టీసీ పూర్తిగా విరమించుకున్నట్లే. కాగా మంగళం డిపోలో ఎలక్ట్రిక్ బస్సు రీచార్జింగ్ స్టేషన్ కోసం రూ.7.6కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఎస్పీడీసీఎల్ సంస్థ అండర్‌కేబుల్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులను మొదలుపెట్టనుంది. అదే విధంగా ప్రాంగణంలో సివిల్‌వర్కు, చార్జింగ్‌మిషన్‌ల అమరిక వంటి మౌలిక వసతులకు రూ.6.3కోట్లు కేటాయించారు. పనుల టెండర్ పక్రియ ఈ నెల్లోనే పూర్తికానుంది. రెండో విడతలో తిరుమల డిపోకు 100, శ్రీకాళహస్తి డిపోకు 100, పుత్తూరు డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. దాంతో తిరుమలకు పూర్తిస్థాయిలో ఈవీ బస్సులే నడవనున్నాయి.

# అర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయండి

మొదటి పేజీ తరువాయి

లేఖలోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మార్చి 23న ఆర్సెల్ మిట్టల్ - నిప్పన్ స్టీలు ప్లాంటుకు భూమిపూజ జరపనున్నట్లుగా మీరు ప్రకటించారు. కాని ఆ ప్రాంతంలో భూ నిర్వాసితుల సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని మీ దృష్టికి తెస్తున్నాము. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, అమలాపురం, డి.ఎల్.పురం ఐదు పంచాయతీల పరిధిలో 11 గ్రామాల నుండి 5,500 ఎకరాల భూమి రైతుల నుండి బలవంతంగా ప్రభుత్వం సేకరించింది. ఈ సందర్భంగా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ఇవ్వాల్సిన పరిహారం మరియు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయలేదు. అందులో 2,100 ఎకరాల భూమినే స్టీల్ ప్లాంటుకోసం అర్శెల్‌మిట్టల్‌కు ఇచ్చారు. కానీ న్యాయం జరగని రైతుల, కూలీల, వృత్తిదారుల సమస్యలు మీ దృష్టికి వచ్చినట్లుగా లేవు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఇల్లు నిర్మించుకోవడానికి సమయం ఇవ్వకుండా, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఆగమేఘాలమీద ఇళ్ళు నేలమట్టం చేసి నిర్వాసితులను నడిరోడ్డుపై నెట్టివేయడం సరైందేనా? మానవతా దృక్పథంతో ఆలోచించమని కోరుతున్నాము. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ముందుగా భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నాము' అని లేఖలో పేర్కొన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు, నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని, ఆర్.కార్డులు ఇవ్వాలని, జిరాయితీ భూములతో సమానంగా డి-ఫారం సాగు భూములకు కూడా పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని కోరారు. డి-ఫారం భూమల్లో ఉన్న చెట్లకు చట్టం ప్రకారం నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, వివాహమైన ఆడపిల్లలకు భూసేకరణ సందర్భంలో ఇచ్చిన హామీ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రకారం ఇళ్లు మరియు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, 18సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడికి చట్టప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు, మత్స్య, కల్లుగీత కార్మికులు, గొర్రెలు-మేకల పెంపకదారులు, చేతి వృత్తిదారులు వంటి జీవనాధారం కోల్పోయిన వర్గాలను భూసేకరణ చట్టం ప్రకారం రూ.15 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఇళ్లు కోల్పోయి నిర్వాసితులైన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని, నిర్వాసితుల కాలనీలో 25 రకాల మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించే వరకు బలవంతంగా ఖాళీ చేయించకూడదని డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిర్వాసిత కాలనీలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. భూములు కోల్పోయిన నిర్వాసిత గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా, నిర్వాసితుల హక్కులను అమలు చేయకుండా అర్శెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు భూమి పూజ నిర్వహించడం అన్యాయం మరియు చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.

# ఏపీ జెన్కో రికార్డు విద్యుత్ ఉత్పత్తి

**మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి**

**అధికారుల కృషిని అభినందించిన మంత్రి**

**అమరావతి,మార్చి12 :** విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారుల నిరంతర కృషి వల్లనే ఇది సాధ్యమయ్యిందన్నారు. సీఎం చంద్రబాబు సలహాలు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైందని ఉద్ఘాటించారు. ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం కీలకమని చెప్పుకొచ్చారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తు విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయాంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో అడ్డగోలుగా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

# తిరుమలలో పచ్చనాగు పాము

**తిరుమల,మార్చి12 :** తిరుమలలో అరుదైన పచ్చ నాగుపాము కనిపించింది. సాధారణంగా నాగుపాములు బూడిద రంగులో ఉంటాయి. అయితే తిరుమలలో మాత్రం బుధవారం సాయంత్రం పచ్చ రంగులో ఉన్న నాగుపాము ప్రత్యక్షమై అందరినీ అశ్చర్యపరిచింది. రెండడుగుల పొడవు మాత్రమే ఉన్న ఈ పాము సాధారణ నాగుపాముల తరహాలోనే పడగతో కనిపించగా అక్కడి సిబ్బంది పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కరనాయుడికి సమాచారమిచ్చారు. వెంటనే ఆయన అక్కడికి చేరుకుని పామును పట్టుకుని దట్టమైన అడవిలో విడిచిపెట్టాడు. ఈ అరుదైన పాము నాగుపాము జాతికి సంబంధించినదేనని, అత్యంత విషపూరితమైనదని భాస్కర నాయుడు తెలిపారు.

# నీటి వినియోగంలో జాగ్రత్తలు ముఖ్యం

మొదటి పేజీ తరువాయి



కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ది కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ది కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్దిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్దిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశర చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ఎ÷-లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గా÷-డర్గ÷న్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.

# గిరిజనులకు అభివృద్ధి అందకుండా చేస్తారా?

**అటవీ అధికారుల తీరుపై మండిపడ్డ బాబు**

**అమరావతి, మార్చి 12:** ప్రభుత్వం ఆమోదించిన ఇళ్లకు కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వకపోవడమేంటని అటవీ అధికారులను సిఎం చంద్రబాబు ప్రశ్నించారు. గిరిజనులకు నీరు, రహదారి, విద్యుత్ వంటి కనీస సదు-పాయాలు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశంలో ఫారెస్ట్ అధికారులపై చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అభయారణ్యం పేరుతో అభివృద్ధి పనులు ఆపడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక సౌకర్యాలకు కూడా అడ్డంకులు సృష్టించడం తగదని పేర్కొన్నారు. పాపికొండల ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం, బోర్‌వెల్స్‌కు అనుమతులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న రహదారిపై గ్రావెల్ లేదా మెటల్ వేయడానికి అభ్యంతరం చెప్పడమేంటనీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. అధికారుల వ్యవహార శైలిపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయంటూ హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా మారాలని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు లేదా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తెలియజేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు కలెక్టర్, డీఎఫ్‌వో కలిసి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుకుం జారీ చేశారు. అభివృద్ధి పనులు ఆగిపోకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# డిఫెన్స్ రంగంలో సరికొత్త అధ్యాయం

**జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు**

**శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్**

**తొలిదశలో 45కోట్ల పెట్టుబడులు..750మందికి ఉపాధి**

**ప్రాజెక్టుకు శంకుస్థాపనపై మంత్రి నారాయణ హర్షం**




**నెల్లూరు,మార్చి12 :** ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు రక్షణ , తయారీ రంగాల్లోనూ ఏపీని గ్లోబల్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో నెల్లూరు జిల్లాలో ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న అటానమస్ మారిటైం షిప్ యార్డుకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి అటానమస్ మారిటైం షిప్ యార్డు కావడం విశేషం. ఈ ప్రాజెక్టు ద్వారా రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక నౌకల నిర్మాణం ఇక్కడ జరగనుంది. సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీంతో స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ది జరుగుతుందని చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉండటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైమ్ షిప్‌యార్డును సాగర్ డిఫెన్స్ అభివృద్ధి చేయనుంది. మొదటి దశలో రూ.45 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 750 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ముంబయి కేంద్రంగా పనిచేసే సాగర్ డిఫెన్స్ సంస్థ.. అన్‌మాన్డ్ మెరైన్ సర్ఫేస్ వెహికల్స్ రంగంలోనూ పనిచేస్తోంది. ఇప్పటికే దేశ నౌకాదళం, ఐడెక్స్ (ఐడీఈఎక్స్), ఇతర భద్రతా సంస్థలతో పని చేస్తోంది. ఇక్కడ ఇంటెలిజెన్స్ మారిటైం సిస్టమ్స్, సెన్సార్లు, కమాండ్ కంట్రోల్ టెక్నాలజీలను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో ఆధునిక నౌకా దళ కార్యకలాపాలకు ఈ షిప్‌యార్డు కీలకం కానుంది. మానవరహిత నౌకలు , అత్యాధునిక సాంకేతికతతో కూడిన యుద్ధ నౌకల తయారీకి ఈ కేంద్రం చిరునామాగా మారబోతోంది. ఏపీని కేవలం ఐటీ రంగంలోనే కాకుండా.. తయారీ, రక్షణ రంగాల్లో కూడా దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి.. ప్రపంచ స్థాయి నౌకల తయారీని ఇక్కడి నుంచే ప్రారంభించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జువ్వలదిన్నె పోర్ట్ ఆధారంగా ఈ ప్రాంతం రానున్న రోజుల్లో భారీ పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందనుంది. నెల్లూరు జిల్లాలో సాగర్ డిఫెన్స్ అటానమస్ మారిటైమ్ షిప్‌బిల్డింగ్ సిస్టమ్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేయడం గర్వకారణమని మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే మొదటి కేంద్రంగా రూపుదిద్దుకోబోతున్న ఈ ప్రాజెక్టు భారతదేశ స్వదేశీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనుందని పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టు సముద్ర సాంకేతికతలో నూతన ఆవిష్కరణలకు దారి తీస్తూ, మత్స్యకార రంగం, పారిశ్రామిక నైపుణ్యాల అభివృద్ధికి ఊతమివ్వనుందని తెలిపారు. తీర ప్రాంత పర్యవేక్షణ, భద్రత, రక్షణ సిద్ధతను మరింత బలపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెకు తీసుకురావటంలో కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు.

# నాడు ఒక్కడినే.. నేడు కోట్లాది మంది అండ

**పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ జగన్**



**అమరావతి, మార్చి 12:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పుడు తాను ఒక్కడినేనని, కానీ నేడు కోట్లాది మంది ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ఒక మహాశక్తిగా ఎదిగిందని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి జగన్ భావోద్వేగ ప్రసంగం చేశారు. నల్లకాలువ సాక్షిగా ఆనాడు తాను ఇచ్చిన మాటే వైసీపీ ఆవిర్భావానికి, రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులకు కారణమైందని జగన్ గుర్తు చేసుకున్నారు. "దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి గారి మరణాన్ని తట్టుకోలేక చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తానని మాట ఇచ్చాను. ఆ మాట కోసం, ఓదార్పు యాత్ర కోసం నాడు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఎదిరించి బయటకు వచ్చాను. మొదటి నుంచీ దేవుడిని, ప్రజలనే నమ్ముకుని పోరాటం సాగించాను" అని ఆయన పేర్కొన్నారు. వైసీపీ ప్రస్థానంలో విలువలు మరియు విశ్వసనీయతకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని జగన్ స్పష్టం చేశారు. "ఈ పార్టీ కేవలం నాది కాదు, ఇది కోట్లాది మంది ప్రజలది. కార్యకర్తలు ఎప్పుడూ గర్వంగా కాలర్ ఎగరేసేలా పార్టీ అండగా నిలుస్తుంది. కోట్లాది మంది ఆశలు, ఆకాంక్షలకు మన పార్టీ ప్రతీకగా నిలిచింది" అని ఆయన వ్యాఖ్యానించారు. వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జగన్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, భారీగా తరలివచ్చిన నేతలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముఖ్య నేతలు పాల్గొని పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# సోమాజిగూడలో రంజాన్ సందర్భంగా రేషన్ కిట్‌ల పంపిణీ



**హైదరాబాద్ మార్చి12( సమయం న్యూస్). :** హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రాంతంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు రేషన్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కే టి రామారావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి రామారావు పేద ముస్లిం మహిళలకు రంజాన్ రేషన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కే టి రామారావు మాట్లాడుతూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో అందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. గతంలో కే చంద్ర శేఖర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పేద ముస్లింకు రంజాన్ తోఫా అందించామని చెప్పారు. అలాగే పేద ముస్లిం అమ్మాయిల పెళ్లిళ్ల కోసం షాదీ ముబారక్ పథకం కింద లక్షా నూట పదహారు రూపాయలు అందించామని గుర్తు చేశారు. అబద్ధాల హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు సంక్షేమ పథకాలను నిలిపివేసిందని ఆరోపించారు. ప్రస్తుతం పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపిస్తున్నారని అన్నారు. ఇక్కడి స్థానిక ఎమ్మెల్యే ప్రజలను మోసం చేసి కాంగ్రెస్‌లో చేరారని విమర్శించారు. తప్పకుండా తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, మళ్లీ ఖ. చంద్ర శేఖర్ రావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి పేద ముస్లింకు రంజాన్ తోఫా అందజేస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో గ్యాస్ కొరత ప్రభావం -- మూతపడుతున్న చిన్న హోటళ్లు

**హైదరాబాద్ మార్చి11( సమయం న్యూస్) :** నగరంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో చిన్న చిన్న హోటళ్లు, టిఫిన్ బండ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉదయం వరకే ఉన్న గ్యాస్ స్టాక్‌తో టిఫిన్ తయారు చేసిన తర్వాత సిలిండర్లు అయిపోవడంతో అనేక హోటళ్లు మధ్యాహ్నం నుంచే మూతపడుతున్నాయి. దీనివల్ల హోటల్ వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా టిఫిన్ ధరలపై కూడా ప్రభావం పడింది. ఒకో టిఫిన్‌పై సుమారు ₹5 వరకు ధరలు పెరిగినట్లు హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ఇక భారీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ బ్లాక్ మార్కెట్‌లో ₹5,000 వరకు అమ్ముడవుతోందని హోటల్ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చిన్న హోటళ్ల నిర్వహణ కష్టమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పదకొండవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు

**- ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి**



**మెదక్ మార్చి12( సమయం న్యూస్) :** ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర కెమిస్ట్రీ I , కామర్స్ I పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీ క్షలలో జనరల్ విభాగం లో 6085 గాను 5895 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభా గంలో 279 గాను 260 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో పదకొండవ రోజు హాజరు శాతం 96.71 % గా నమోదైంది. ఈరోజు తో మొదటి సంవత్సరం పరీ క్షలు పూర్తి కావడం జరిగింది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇరాన్ అనుమతితో ముంబై పోర్టుకు చేరిన భారత క్రూడ్ ఆయిల్ నౌక

**ముంబాయి మార్చి11( సమయం న్యూస్). :** అంతర్జాతీయ ఉద్రిక్తతల మధ్య భారత్‌కు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అనుమతితో భారతదేశానికి చెందిన క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ సురక్షితంగా ముంబై పోర్టుకు చేరుకుంది. ఈ పరిణామం ా. జీఖఅంష్ఖుఅఝఖీ మరియు ఇరాన్ విదేశాంగ మంత్రి ాఎఝం ాతీఖస్త్రష్ఠఎష్ట్రఱ మధ్య జరిగిన కీలక చర్చల అనంతరం వెలుగులోకి వచ్చింది. అమెరికా మరియు ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ముందస్తు దాడులు ప్రారంభించిన తర్వాత, ఇరాన్ హ్ఠీఖఱ్ శీట నశీతీఎబఓ మార్గాన్ని మూసివేసింది. ఆ మార్గంలో ప్రయాణించే ఏ నౌక అయినా ముందుగా ఇరాన్ అనుమతి తీసుకోవాలని ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత క్రూడ్ ఆయిల్ నౌకకు ఇరాన్ అనుమతి ఇవ్వడం కీలక పరిణామంగా భావిస్తున్నారు. అదేవిధంగా మరో రెండు నౌకలకు కూడా హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన సముద్ర మార్గాల్లో ఒకటైన హోర్ముజ్ జలసంధి ద్వారా గ్లోబల్ క్రూడ్ ఆయిల్ మరియు సహజ వాయువు సరఫరాలో పెద్ద భాగం రవాణా అవుతుంది. ఈ మార్గం మూసివేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన భద్రతపై ఆందోళనలు పెరిగాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో దీతీవత్ జతీబసవ ధర బ్యారెల్‌కు సుమారు 100 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇరాన్‌తో భారత్ చేపట్టిన రాజనీతిక చర్చలు ఫలితాన్నిచ్చాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ కలకలం

**-- పేషెంట్‌కు మత్తు ఇంజెక్షన్ ఇచ్చి 10 తులాల బంగారం అపహరణ**

**సికింద్రాబాద్ మార్చి11( సమయం న్యూస్). :** సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్‌గా నటించిన మహిళ చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. పేషెంట్‌కు మత్తు ఇంజెక్షన్ ఇచ్చి సుమారు 10 తులాల బంగారం అపహరించిన సంఘటన వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళ్తే... ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సుధరాణి అనే మహిళ చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేరింది. డిశ్చార్జ్ సమయంలో యాప్రాన్ ధరించి డాక్టర్‌లా నటించిన ఓ మహిళ పేషెంట్ గదిలోకి ప్రవేశించి ట్రీట్మెంట్ ఇస్తానని చెప్పింది. అనంతరం పేషెంట్ బంధువులను బయటకు పంపించి పేషెంట్‌కు మత్తు ఇంజెక్షన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొద్దిసేపటికి పేషెంట్ స్పృహ తప్పిన స్థితిలో ఉండగా ఆమె వద్ద ఉన్న సుమారు 10 తులాల బంగారం కనిపించకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం స్పందిస్తూ ఆ మహిళ ఎవరో తమకు తెలియదని తెలిపినట్లు సమాచారం. పేషెంట్ కుటుంబ సభ్యులు మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నర్సింగ్ స్టాఫ్ రూమ్ సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లో ఆ మహిళ కదలికలు కనిపించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆమె ఆసుపత్రికి తెలిసిన వ్యక్తేనా లేదా బయట నుంచి వచ్చిన వ్యక్తినా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన లైసెన్సుడ్ సర్వేయర్లు

- ప్రభుత్వం అనేక నెలలు గడిచినా అటు పని, ఇటు జీతభత్యాలపై నిర్ణయం తీసుకోవడం లేదని ఆవేదన.
- సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి.



**...హైదరాబాద్ మార్చి12( సమయం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సుడ్ సర్వేయర్లుగా దాదాపు 5 వేలకు పైగా నియమించినా నెలల తరబడిగా అటు పని, ఇటు జీతభత్యాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఇవాళ వారంతా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి స్థానంలో పేరుకు భూభారతిని తీసుకొచ్చినప్పటికి అందులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్సుడు సర్వేయర్లకు మాత్రం అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో లైసెన్స్ సర్వేయర్లకు ప్రతినెల గౌరవప్రదమైన ఆదాయం వచ్చేలా ఏర్పాట్లు చేశారని, కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ సర్కారు అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తమకు ఎదురవుతున్న రెండు ప్రధాన సమస్యలతో పాటు ఇతర అంశాలపై కేటీఆర్ గారికి వినతి పత్రం సమర్పించారు. తమకు లైసెన్సు పత్రాలు ఇచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు జీతభత్యాల గురించి పట్టించుకోకుండా తమ కుటుంబాలను రోడ్డున పడేసారని దుయ్యబడ్డారు. ప్రభుత్వానికి అత్యంత కీలకమైన భూ సర్వే పనులు నిర్వహించే తమకు స్థిరమైన వేతనం లేకపోవడం వల్ల ఆర్థికంగా చితికి పోతున్నామని తమ కష్టాలను చెప్పుకున్నారు. ప్రతినిత్యం తమను ఎమ్మార్వో కార్యాలయాలకు పిలిపించి ఉదయం నుంచి సాయంత్రం వరకు కూర్చోపెడుతున్నారు తప్ప ఒక్క పని కూడా అప్పగించలేదని కేటీఆర్ గారి దృష్టికి తీసుకొచ్చారు. తమకు వర్క్ అలాట్మెంట్ విషయంలో స్పష్టమైన విధానం లేకపోవడం వల్లే ప్రధానంగా సమస్య ఉత్పన్నమైందని వెల్లడించారు. ప్రతి లైసెన్సుడు సర్వేయర్ కు సమానంగా , పారదర్శకంగా పనులను కేటాయించే విధంగా ఒక సమగ్రమైన విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ గారు వారికి హామీ ఇచ్చారు

# ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం

- వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమనగల్లు సీఐ జానకిరామ్ రెడ్డి,
- మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,సామాజిక సంఘ సంస్కర్త కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న









**ఆమనగల్లు మున్సిపల్,(మం)మార్చి,12(సమయం న్యూస్) :** ఆమనగల్ పట్టణంలోని వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకొన్న విద్యార్థులకు, తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్లు సీఐ జానకిరామ్ రెడ్డి, ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, సామాజిక సంఘ సంస్కర్త కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న,ఎస్సై సీతారాం రెడ్డి హాజరయ్యారు. సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా పరీక్షలు వ్రాయాలని అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా డివిజన్ స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, అకడమిక్ అడ్వైసర్ శివలింగం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన..

- ఈ కార్యక్రమనికి మొత్తం 21 ఫోన్ కాల్స్ వచ్చాయి-ఎస్పీ..
- ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS




**నారాయణపేట, మార్చి,12(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆధ్వర్యంలో నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు నేరుగా పోలీస్ ఉన్నతాధికారులను సంప్రదించి తమ సమస్యలను తెలియజేసే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాధితులు, ఫిర్యాదుదారులు స్వయంగా ఎస్పీ కి ఫోన్ చేసి తమ సమస్యలను నేరుగా వివరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 21 ఫోన్ కాల్స్ వచ్చినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు తమ ప్రాంతాల్లో ముందస్తు దొంగతనాల నివారణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలని కోరారు. భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు రావడం జరిగింది, గతంలో జరిగిన దొంగతన కేసుల్లో నిందితులను ఇప్పటివరకు పట్టుకోలేదని కొందరు ఫిర్యాదు చేశారు. అలాగే కోస్గి పట్టణంలో సంత రోజుల్లో ట్రాఫిక్ జామ్ ఎక్కువగా అవుతుందని, పోయిన సెల్ ఫోన్లు ఇప్పటివరకు ట్రేస్ కాలేదని, కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినప్పుడు సరైన స్పందన ఇవ్వడం లేదని కూడా పలువురు తమ సమస్యలను తెలియజేశారు. ఈ సమస్యలన్నింటినీ జిల్లా ఎస్పీ స్వయంగా నోట్ చేసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ అధికారుల ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజల పక్షానే పనిచేస్తుందని, ప్రజలకు న్యాయం చేయడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఇలాంటి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాలను తరచూ నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.





# స్నేహమేరా జీవితం మధిర సీపీఎస్ పూర్వ విద్యార్థుల ఐక్యత

**ఖమ్మం, మార్చి 12 : ( సమయం న్యూస్ )** స్నేహమేరా జీవితం అనే ఆలాపన స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు తమ ఐక్యమత్యం ను ఉదంతం ఇది. మిత్రత్వం లో ప్రేమను చాటుకున్న మధిర సీపీఎస్ 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు. తమ స్నేహితుడి కుమార్తె వివాహం సందర్భంగా వారంతా కలసి ఐకమత్య స్ఫూర్తిని చాటారు. వారంతా కలసికట్టుగా ఉండి తమ స్నేహితునికి తోడ్పాటు అందించారు. గురువారం మధిర లో జరిగిన ఆ వివాహంలో వారు పెళ్లి కుమార్తెకు తమవంతు సాయంగా కొన్ని గృహోపకరణాలు తోపాటు, తమ స్నేహితునికి కొద్ది ఆర్థిక తోడ్పాటు అందించారు. ఆడ పిల్ల పెళ్ళి వంటి పవిత్రకార్యంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేణుగోపాల్, జానీ, విద్యాసాగర్, కామేశ్వర రావు, రాజేష్, సురేష్, తిరుపతి పాల్గొన్నారు. వీడియో కాల్ ద్వారా దంతాల శ్రీను, సూర్యనారాయణ, భద్రయ్య, మౌలాలి, మురళి, కొమ్మినేని శ్రీను, దుర్గారావు, కళ్యాణ్, అశోక్, నరేష్, రెహ్మాన్, రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజెప్పి ఆనందించారు. వీరి ఐకమత్యాన్ని, దాతృత్వాన్ని, స్నేహ బంధాన్ని పలువురు ప్రశంసించారు.

# కొడంగల్ అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

- ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ కుమార్,జనరల్ సెక్రెటరీ చంద్రప్ప,నర్సింలు



**కొడంగల్ మండలం, మార్చి,12(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం లోని అంగడి రాయచూరు గ్రామంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాల నుంచి అమ్మ నాన్న ఫౌండేషన్ వారు విద్యార్థులకు అనాథలకు ఎంతోమందికి అండగా నిలబడుతూ సేవా కార్యక్రమాలు చేస్తా ఉందిఅందులో భాగంగా ఈ యొక్క విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఒక గొప్ప స్థాయికి వెళ్లాలని ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కోరుకోవడం జరిగింది. తమవంతు సహాయంగా 55 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు, స్కూల్ యజమాన్యులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

అమ్మ నాన్న ఫౌండేషన్ బృందం కొడంగల్

# ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**- దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారు.**

మహబూబ్ నగర్, మార్చ్ 12, (సమయం న్యూస్):పట్టణాలు ,గ్రామాలను అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా నేడు మహబూబ్ నగర్ జిల్లాకేంద్రంలోని అనంత మారుతి గార్డెన్ లో నిర్వహించిన సర్పంచుల ట్రైనింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్న దేవ రకద్ర ఎమ్మెల్యే శ్రీ జి.మధు రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులు, అధికారులు, అందరం అం కితభావంతో పనిచేసి విజయవంతం చేయాలని క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్ధ్యం మరియు ఫైల్ క్లియరెన్స్ ,ఆరోగ్యం , అరైవ్ ఒ అలైవ్ (రోడ్డు భద్రత )పిల్లల సంరక్షణ ,సంక్షేమ మరియు డ్రగ్ నిర్మూలన, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం, విద్య, యువత క్రీడలు ,మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని. రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో అందరం భాగస్వాము లై విజయవంతం చేద్దామని అన్నారు. ప్రజా పాలన బిప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ 5 దశల్లో 5 ప్రత్యేక



కార్యక్రమాలు గా 99 రోజులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ, మహబూబ్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్లు ,వైస్ చైర్మన్లు , కౌన్సిలర్లు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

- అవగాహన కల్పించిన "షీ" టీమ్ పోలీసులు చెన్నప్ప,బాలరాజు
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS ఆదేశాల మేరకు

**నారాయణపేట, మార్చి,12(సమయం న్యూస్) :** గురువారం రోజు "షీ" టీమ్ పోలీసులు నారాయణపేట జిల్లా కేంద్రంలోని TSWRJC గర్ల్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థినులకు "షీ" టీమ్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే అన ర్థాలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అం శాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా "షీ" టీమ్ పోలీసులు చెన్నప్ప, బాలరాజు మాట్లాడుతూ విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. సెల్ ఫోన్‌ను అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించాలి గానీ అధికంగా వినియోగించడం వల్ల చదువుపై దుష్ప్రభావం పడటంతో పాటు మానసిక సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం పోలీస్ శాఖ ప్రత్యేకంగా




"షీ" టీమ్‌లను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే "షీ" టీమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వేధింపులు చట్టపరంగా శిక్షార్హమైన నేరాలు అని తెలిపారు. విద్యార్థినులు ఇలాంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించకుండా వెంటనే "షీ" టీమ్ పోలీసులకు 8712670398 కి లేదా డయల్ 100 కి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, తల్లి తండ్రులు,"షీ" టీమ్ పోలీసులు కవిత జ్యోతి పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలకు దిశా నిర్దేశం

- సర్పంచ్ పదవి ఎంతో కీలకం
- ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా,
- పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.



**నారాయణపేట, మార్చి,12(సమయం న్యూస్) :** బాపుజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక ,మత్స్య ,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు లో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి పాల్గొని ప్రారంభించారు. నారాయణపేట లోని స్థానిక గాయత్రి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 272 మంది సర్పంచులు 72 మంది కౌన్సిలర్లు పాల్గొన్న శిక్షణ కార్యక్రమంలో మంత్రి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ...ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచులకు చెక్ పవర్ ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. సర్పంచ్ పదవి అంటే ఆషామాషీ కాదని ,మున్సిపల్ చైర్మన్ పదవి కూడా ఎంతో కీలకమని తెలిపారు. పుట్టిన ,మరణ ధ్రువీకరణ పత్రం అందజేసే సర్పంచ్, చైర్మన్ పదవులు ఎంతో కీలకమని అన్నారు. మనం పుట్టిన ప్రాంతానికి సేవ చేసే అవకాశం దొరకడం గొప్ప అదృష్టమని సర్పంచ్ లకు హితోపదేశం చేశారు. తాను సర్పంచ్ నుండి మంత్రి స్థాయికి ఎదిగానని తెలిపారు. మన గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాల వరకు గుర్తుండిపోయేలా చైర్మన్ లు, సర్పంచ్ లు పనిచేయాలన్నారు. 99 రోజులు ఈ కార్యక్రమం లో పలు అంశాలను చేర్చడం జరిగిందని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని తెలిపారు. గ్రామాలకు ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. మన ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి ఉన్నందున ఈ గడ్డ అంతా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 5 వేల కోట్ల తో మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఎకరానికి 20 లక్షలు ఇచ్చి భూ నిర్వాసితులను ఈ ప్రభుత్వం ఆదుకున్నదని మంత్రి వెల్లడించారు. వరికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి, పండిచిన పంటను సన్న బియ్యం గా మార్చి రేషన్ షాపుల ద్వారా పేదలకు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. సంక్షేమ పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్ టీ సి అద్దె బస్సుల నిర్వహణ తో వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల, డ్రగ్స్ పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. 25 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం కొరకు మంజూరు చేస్తాం అని మంత్రి వాకిటి శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, నారాయణపేట జిల్లా లోని మున్సిపల్ చైర్మన్లు , వైస్ చైర్మన్లు, సర్పంచ్లు ,కౌన్సిలర్లు ,జిల్లా అధికారులు పాల్గొన్నారు .

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**చేవెళ్ల మార్చి 12 (సమయం న్యూస్)** షాబాద్ మండల కేంద్ర ంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "99 రోజుల ప్రగతి పాలన" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెడికల్ క్యాంపును చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన అంశమని, గ్రామ స్థాయిలోనే మంచి వైద్య సేవలు అందించాలని మన ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తూ,



అవసరమైన డాక్టర్లు, సిబ్బంది మరియు వైద్య సదుపాయాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ,అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి 5 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్ మార్చి12( సమయం న్యూస్).:** పనిమిదేళ్ల మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి కోర్టు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. హకా భవన్‌లోని పోక్సో (గూజుగూ) చట్టం కేసుల ప్రత్యేక సెషన్స్ జడ్జి గౌరవనీయులైన శ్రీ జి. ఉ దయ్ భాస్కర్ రావు గారు ఈ మేరకు తీర్పు వెల్లడించారు.

**కేసు వివరాలు:** చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని జి.ఎం. కాలనీకి చెందిన అబ్దుల్ ఖయ్యూమ్ (23) అనే వ్యక్తి మైనర్ బాలికకు అరబిక్ ట్యూషన్ చెప్పేవాడు. 2019లో ఒకరోజు ట్యూషన్ సమయంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, సెల్ ఫోన్ ఆశ చూపి బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. బాలిక గట్టిగా అరవడంతో నిందితుడు అక్కడి నుండి తప్పించుకున్నాడు. బాధిత బాలిక తల్లి ఫిర్యాదు మేరకు చాంద్రాయణగుట్ట పోలీసులు ఐపిసి సెక్షన్ 354-ఎ మరియు పోక్సో చట్టంలోని సెక్షన్ 10 తీ/ష 9(ఎ) కింద కేసు నమోదు చేశారు.

**కోర్టు తీర్పు:** శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి, నిందితుడు అబ్దుల్ ఖయ్యూమ్‌ను దోషిగా నిర్ధారించారు. నిందితుడికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5000 రూపాయల జరిమానాతో పాటు బాధిత బాలికకు రూ. 1,00,000/- పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

**భరోసా కేంద్రం తోడ్పాటు:** ఈ క్లిష్ట సమయంలో 'భరోసా' కేంద్రం బృందం బాధిత బాలికకు మరియు ఆమె కుటుంబానికి అండగా నిలిచింది. వారికి కౌన్సెలింగ్ ఇవ్వడమే కాకుండా, నైతిక మరియు మానసిక మద్దతును అందిస్తూ విచారణలో కీలక పాత్ర పోషించింది. న్యాయం జరిగినందుకు బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈ కేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు శ్రీ జకీర్ హుస్సేన్ (ఎస్.ఐ), శ్రీ ఎస్. వెంకటేష్ (ఎస్.ఐ), స్పెషల్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ. రమాదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. ప్రతాప్ రెడ్డి మరియు భరోసా టీం సభ్యులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి. సజ్జనార్, ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు. మహిళా భద్రత విభాగం డిసిపి డాక్టర్ లావణ్య ఎన్.జె.పి, ఏసిపి ప్రసన్న లక్ష్మి గారు ఈ కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షించి, దోషికి శిక్ష పడేలా కృషి చేశారు.



హనుమకొండ ఐడిఓసి నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై గ్రామీణ పట్టణ ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ప్రతి ఒక థీమ్(అంశం)పైన సంబంధిత జిల్లా అధికారులు సర్పంచ్ లకు, కార్పోరేటర్ లకు, ఇతర ప్రజాప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించారు.

# 99 రోజుల ప్రగతి కార్యాచరణ ప్రణాళిక పై స్తానిక ప్రజాప్రతినిధులు కు అవగాహన

- పాల్గొన్న మంత్రి కొండ సురేఖ.



**గీసుకొండ మార్చి12( సమయం న్యూస్) :** వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మరియపురం ఎస్ ఎస్ గార్డెన్స్ లో గురువారం నిర్వహించిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సును రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, నర్సంపేట చైర్పర్సన్ లు సారంగపాణి, పెండ్యాల లక్ష్మీ, డిసి పి అంకిత్ కుమార్ , డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆదనవు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా సర్పంచ్ లు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం పట్టణంలోని పిఎస్ఆర్,ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,పాల్గొన్న అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మునిసిపల్ చైర్మన్లు వైస్ చైర్మన్లు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

సమయం


# మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం ,మార్చి12: ( సమయం న్యూస్ ) :** మైనారిటీ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి గురువారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ పాకెట్స్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ముస్లిం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మైనారిటీ సోదరులు ఒక్కపొద్దులు రోజా ఉంటూ అల్లాను ప్రార్థిస్తూ, సర్వ మత ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రార్థనలు చేస్తూ, పవిత్రమైన మనస్సు చాటుతున్నందుకు అభినందనలు తెలిపారు. అల్లా మైనార్టీ సోదరుల కోరిక తీర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేదవానికి అండదండలుగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గ పరిధిలో సుమారు 200 కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మైనారిటీ సోదరీమణులు కుట్టు మిషన్లతో వారి నైపుణ్యాన్ని ఉపయోగించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళలు కూడా సంపాదించడం ప్రారంభించిన తర్వాత కుటుంబాలు మరింత ఆర్థికంగా స్థిరపడతాయని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ నెలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పాలేరు నియోజకవర్గానికి చెందిన 163 మంది ముస్లిం మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను, కూసుమంచి మండల మస్జిద్ కమిటీలకి 350 రంజాన్ గిఫ్ట్ పాకెట్స్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# మద్దూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో

●ఘనంగా 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' వేడుకలు




**మద్దూరు మున్సిపల్, (మం)12(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మరియు హర్యానా రాష్ట్రాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా విద్యార్థులకు ఇతర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.హర్యానా సంస్కృతి, సంప్రదాయాల ప్రదర్శన

**ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు హర్యానా రాష్ట్ర విశిష్టతను చాటిచెప్పేలా పలు ప్రదర్శనలు చేపట్టారు. ముఖ్యంగా:**రుచికరమైన వంటకాలు: హర్యానా సంప్రదాయ వంటకాలైన బజ్రే కి రోటీ, ఖిచడీ, మసాలా చావల్, మేథీ గాజర్, దాల్ కడీ, మీఠీ లస్సీ వంటి రుచులను ప్రదర్శించి, వాటి తయారీ విధానాన్ని వివరించారు.కళా ప్రదర్శనలు: హర్యానా జానపద నృత్యాలతో విద్యార్థులు అలరించారు. అలాగే హర్యానా రాష్ట్ర చిహ్నాలను (రాష్ట్ర జంతువు, పక్షి, పుష్పం) విద్యార్థులు చిత్రపటాల రూపంలో అద్భుతంగా గీసి ప్రదర్శించారు.కోఆర్డినేటర్ల ప్రసంగం

ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' కోఆర్డినేటర్లు విజయలక్ష్మి, యశ్వంత్, మరియు సునీతలు పాల్గొని ప్రసంగించారు. విభిన్న రాష్ట్రాల భాషలు, ఆహారపు అలవాట్లు మరియు సంస్కృతులను గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత సిద్ధిస్తుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ విద్యార్థులు హర్యానా జీవనశైలిని తెలుసుకోవడం ఒక గొప్ప విద్యా సంబంధిత అనుభవమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాలాజీ, సూర్య ప్రకాష్, వనజ,వసంత్, శారద మరియు మిగతా ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని, భారతదేశం యొక్క 'విభిన్నత్వంలో ఏకత్వాన్ని' చాటిచెప్పారు.

# ట్రాన్స్ జెండర్ల వివరాలు సరే. బీసీల జనాభా లెక్కల వివరాల సంగతేంటి

● బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్.



**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చ్ 12,( సమయం న్యూస్.):** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరిగే జనగణలో ట్రాంజెండర్ల వివరాలను సేకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ,బీసీ జనాభా వివరాలను సేకరించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్న రాజ్యసభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 2027 లో నిర్వహించనున్న జనగణలో ట్రాన్స్జెండర్ అనే కొత్త కేటగిరిని కూడా చేర్చుతామని, ప్రకటించడం 70 కోట్ల బీసీ జనాభాను అవమాన పరిచడమనే అని అన్నారు. ట్రాంజెండర్లకు ఉన్న విలువ బిసి లకు లేదా అని ప్రధాని నరేంద్ర మోడీని నిలదీశారు .ఉస్మానియా యూనివర్సిటీ బీసీ జేఏసీ నాయకుడు బొల్లెపల్లి స్వామి గౌడ్ అన్నారు. ఇంటింటికి వెళ్లి జనాభా వివరాలు సేకరిస్తున్నారు కదా బీసీల వివరాలు సేకరిస్తే ప్రధాని నరేంద్ర మోడీకి కలిగే ఇబ్బంది ఏంటి అని బొల్లెపల్లి స్వామి గౌడ్ ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మహేష్, నిఖిల్ ,కౌశిక్ ,రాజేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి కల నెరవేరింది

● చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్

● బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు వనితి పత్రం అందజేసిన భీమ్ భరత్





**చేవెళ్ల మార్చ్ 12(సమయం న్యూస్) :** చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన బీమ్ భరత్. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రక్షన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిర ఇండ్లు మంజూరు చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ,గ్రామ సర్పంచ్ ప్రభాకర్ ,ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు ,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ,పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన,నవపేట్ మండలం గంగ్యడ ,పూలపల్లి , నారెగూడ, సిద్ధులుర్, గ్రామాలకి బస్సు సౌకర్యం లేనందున విద్యార్థులకు రైతులకు ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ ప్రజలు గతంలో మాకు వికారాబాద్ నుండి సిద్ధులుర్ , గంగ్యడ బస్సు నడిచేదని ఇప్పుడు నడవడం లేదని గతంలో మాదిరిగా బస్సు సౌకర్యం కల్పించాలని భీమ్ భరత్ ఆయా గ్రామ నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ ,చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు ,పూలపల్లి గ్రామ నాయకులు ,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, బుచ్చయ్య, నారే గూడ సర్పంచ్ దశరథ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ ,విష్ణువర్ధన్ రెడ్డి , గంజాడ సర్పంచ్ మల్లేష్, పూలపల్లి శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,మార్చి12: ( సమయం న్యూస్ ) :** పేదలు ఆత్మ గౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా పాలేరు గ్రామంలో మంత్రి వర్యులు పర్యటించి 5 కోట్లతో పాలేరు సరస్సు వద్ద చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు, మల్లాయి గూడెం గ్రామంలో మల్లాయిగూడెం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు కోటి 35 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గట్టుసింగారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతుల కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు లేక్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ప్రజలు, పర్యాటకులు ఆహ్లాదంగా గడిపే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లేక్ దగ్గర చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్లాన్ పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలం నాటికి మల్లాయి గూడెం గ్రామంలో కోటి 35 లక్షలతో చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో నిధులు విడుదల య్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని అన్నారు. మల్లాయిగూడెం గ్రామ పరిధిలో దాదాపు 13 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.పేదలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లను తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు ఎంత దూరం ప్రయాణం చేసిన ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. గట్టుసింగారం గ్రామంలో పట్టాలు లేకుండా నిరుపేదలు ఎవరైనా ఉంటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పట్టాలు అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా బోరు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మల్లాయిగూడెం నుంచి ఆంజనేయస్వామి టెంపుల్ వరకు కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టిన బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, రాబోయే వానాకాలం కంటే ముందే ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఐదు సంవత్సరాలు బాగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం గట్టు సింగారం వద్ద ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రవి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలు

● అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా "షీ" టీమ్ ఆధ్వర్యంలో..

● ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, గౌరవ అతిథిగా గడ్డం అనన్య మున్సిపల్ చెర్ పర్సన్







**వికారాబాద్, మార్చి,12(సమయం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా "షీ" టీమ్ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా, వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ గడ్డం అనన్య, గౌరవ అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తమపై తాము నమ్మకాన్ని పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు మరియు వేధింపుల నివారణకు "షీ" టీమ్స్' (ూ౦జు ుముఎం) నిరంతరం నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే డైల్ 100 లేదా "షీ" టీమ్ నంబర్లకు సమాచారం అందించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్పీ విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, పిల్లలు మరియు వృద్ధులపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించబోమని, అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యతాయుతంగా స్పందిస్తామని విద్యార్థు లందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం అనన్య, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి స్వర్ణలత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు , "షీ" టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, జిల్లా పోలీస్ శాఖ లోని ఉమెన్ అధికారులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు బిల్లుతో బీసీలను మోసం చేస్తే సహించం.

## - బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ హెచ్చరిక



**హైదరాబాద్, మార్చి 13(సమయం న్యూస్)** బీసీ ఇంటలెక్షువల్ ఫోరం మరియు బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్లో బైరు శేఖర్ గంగపుత్ర అధ్యక్షతన చర్చను నిర్వహించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చాలని, బీసీల రక్షణ చట్టం ఏర్పాటు చేయడం,జనగణలో కులగననని అంశాన్ని పొందుపరచటం, మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళలకు సబ్ కోటాని రూపొందించడం, ఈ అంశాలపై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టీ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగొని బాలరాజ్ గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్స్ అయిలి వెంకన్న గౌడ్, ఎలికట్ట విజయకుమార్ గౌడ్ ,అంబాల నారాయణ గౌడ్, బత్తిని కీర్తి లత,దామోదర్,నాగభూషణం జంగం,ఎర్రమాద వెంకన్న నేత ,చెన్నై శ్రీకాంత్ ,లింగేష్ యాదవ్, కర్నాటి మనోహర్, రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొని మాట్లాడారు...

ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేయడం జరిగింది.

1. బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్ లో వెంటనే చేర్చాలి.
2. కేంద్ర ప్రభుత్వంలో బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖ వెంటనే ఏర్పాటు చేయాలి.
3. దేశవ్యాప్తంగా జరుగబోయే జాతీయ జనగణనలో బీసీలను కులాల వారీగా లెక్కించాలి.
4. మహిళా రిజర్వేషన్ల బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కేటాయించాలి.
5. బీసీల రక్షణకై ప్రత్యేక బీసీ రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలి.
6. బీసీల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం కనీసం ₹50,000 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.
7. పెండింగ్‌లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి.
8. బీసీ కార్పొరేషన్లకు అవసరమైన బడ్జెట్ నిధులు వెంటనే కేటాయించాలి.
9. బీసీలపై అమలవుతున్న క్రిమిలేయర్ విధానాలను వెంటనే ఎత్తివేయాలి.
10. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలనీ డిమాండ్ చేశారు... తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేయడం జరిగింది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో దోహదపడుతుంది







### ● శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.

**వికారాబాద్, మార్చి,12(సమయం న్యూస్) :** వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనస భ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపు తూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉంటుందని,ఇక్కడ ఎన్నికైన సర్పంచ్ లు, చైర్మన్లు, కౌన్సిలర్లలో ఎక్కువ మంది కొత్తవారే కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీ విధులు, మీరు చేయవలసిన పనులపై మీకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలను అందించగలుగుతారని ఆయన తెలిపారు.ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు కళ్ళ లాంటి వారు, అదేవిధంగా బండికి రెండు చక్రాల లాంటి వారని కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.పథకాలు సమర్థవంతంగా ప్రజలకు అందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పీకర్ సూచించారు.ఇప్పుడు గెలిచిన సర్పంచ్ లు, చైర్మన్లు, వార్డుల సభ్యులు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడు- స్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పరిపాలన జరుగుతున్నదని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న మీ ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారుముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. తులం బంగారం, మహిళలకు ఆర్థిక భరోసా, పెన్షన్ల డబ్బులు పెంచడం వంటి వాటి గురించి మిమ్మల్ని ప్రజలు అడిగినప్పుడు మీరు వారికి అర్థమయ్యే విదంగా గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు, ఆర్థిక విధ్వంసం, ఇప్పుడు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.వేలు, లక్షల మందిలో ఒక్కరికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం వస్తుంది, మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల మనసులో నాటుకుపోయే విదంగా పనిచేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ కలిసి సమిష్టిగా గ్రామాలను, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి ఉన్నత స్థానాలలో ఉన్నామని నిధులు మంజూరు చేయించే బాధ్యత మాదని సమర్థవంతంగా ఖర్చు చేసే బాధ్యత ప్రజా ప్రతిని ధులదని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాటా డుతూ...ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రనిధుల భాగ స్వామ్యం, సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు.తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 99 రోజులుగా నిర్వహించే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు జవాబుదారీ తనం తో పనిచేయాలని కోరారు. జిల్లా ఎస్పీ స్నే హ మెహ్రా,అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గడ్డం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడల్ కాలనీ గా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం

### ● మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, మార్చి12 ; ( సమయం న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చి దిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు .గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించుకోవాలని సిసిఎల్ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డీతో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు. దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# AXL అమలు పై రెండో రోజు రిఫ్రెషర్ శిక్షణ విజయవంతం

### ● జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నారాయణపేట



**నారాయణపేట, మార్చి,12(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో AXL (Accelerated Learning) కార్యక్రమాన్ని అమలు చేస్తున్న 26 ఎంపిక చేయబడ్డ పాఠశాలల ఉపాధ్యాయులకు FLN -- AXL అమలు పై నిర్వహిస్తున్న రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం రెండవ రోజు గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో విజయవంతంగా నిర్వహించబడింది.

**విద్యార్థుల సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలియజేయాలి -- నాగార్జున రెడ్డి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్లానింగ్ కోఆర్డినేటర్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ఘాశా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇతర పాఠశాలల విద్యార్థులతో పోలిస్తే కూడా మెరుగైన సామర్థ్యాలు కలిగి ఉన్నారని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా తగ్గుతూ వచ్చిన చేరికలు (ఘాసఎఅంంఅశీఅం) ఈ విద్యా సంవత్సరంలో మళ్లీ నిలకడ స్థాయికి చేరుకున్నాయని తెలిపారు. ఏఎక్స్ఎల్ కార్యక్రమం పట్ల తల్లిదండ్రుల్లో కూడా సానుకూల అభిప్రాయం ఏర్పడుతున్నదని ఆయన పేర్కొన్నారు.

**శిక్షణలు ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందిస్తాయి -- భానుప్రకాశ్**

జిల్లా సైన్స్ అధికారి భానుప్రకాశ్ మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతీ శిక్షణ ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని అన్నారు.

**ఘాశా ద్వారా వెనుకబడిన విద్యార్థులకు వేగవంతమైన అభ్యాసం --ఏఎంఓ విద్యాసాగర్**

ఈ సందర్భంగా ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ,ఏఎక్స్ఎల్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం వెనుకబడిన విద్యార్థులకు వేగవంతంగా నేర్చుకునే అవకాశాన్ని కల్పించడం మరియు డ్రాప్ అవుట్‌లను తగ్గించడం అని తెలిపారు. అలాగే పాఠశాల పట్ల విద్యార్థుల్లో సానుకూల అనుభవాలు కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రారంభ దశలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, ఏఎక్స్ఎల్ కార్యక్రమం అమలుతో విద్యార్థుల సామర్థ్యాలు క్రమంగా మెరుగుపడుతున్నాయని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి జూమ్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఈ శిక్షణలో భాగంగా గురువారం ఉదయం 11:00 గంటలకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జూమ్ సమావేశంలో కూడా ఉపాధ్యాయులు శిక్షణ కేంద్రం నుండి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ ఎక్స్ ఎల్ అమలు విధానం, విద్యార్థుల అభ్యాస ప్రగతి విశ్లేషణ మరియు బోధనా పద్ధతులపై చర్చలు నిర్వహించారు.

# బాన్సువాడలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై దాడులు

### ● హోటల్ యజమానులపై 10 కేసులు నమోదు




**బాన్సువాడ మార్చి 12(సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో ఇళ్లలో ఉపయోగించే వంట గ్యాస్ సిలిండర్లను హోటళ్లలో వినియోగిస్తున్నట్లు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న హోటల్ యజమానులపై అధికారులు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత హోటల్ యజమానులపై మొత్తం పది కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇళ్లలో వాడే గ్యాస్ సిలిండర్లను హోటళ్లలో వంటకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యల వల్ల గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**హోటళ్ల మూసివేత..**తనిఖీల నేపథ్యంలో కొంతమంది హోటల్ యజమానులు గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో తమ హోటళ్లను తాత్కాలికంగా మూసివేశారు. కొంతమంది యజమానులు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు సమాచారం.బాన్సువాడలో వంట గ్యాస్ సరఫరా తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగిందని, గ్యాస్ పక్కదారి పడకుండా ఉండేందుకు ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తున్నామని బాన్సువాడ డివిజన్ ఎన్ఫోర్స్మెంట్ ఉప తహశీల్దార్ ఖాదర్ షరీఫ్ తెలిపారు. పట్టణంలోని హోటళ్లు, టీ దుకాణాలు, చిన్న ఆహార కేంద్రాలపై కూడా తనిఖీలు కొనసాగిస్తామని చెప్పారు.ఇకపై కూడా నిబంధనలను ఉల్లంఘించి డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా గ్యాస్ వినియోగంలో నిబంధనలు పాటించాలని సూచించారు.

# మద్దూరు పట్టణ కేంద్రంలోని జుబేది మసీదులో ఇఫ్తార్ విందు

### ● పాల్గొన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**మద్దూరు మున్సిపల్, మార్చి,12(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపల్ కేంద్రంలోని జుబేది మసీద్ లో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మత సామరస్యం, ఐక్యత, భక్తిభావంతో కూడిన ఈ ఇఫ్తార్ విందు స్థానిక ముస్లిం సమాజంతో పాటు అన్ని వర్గాల ప్రజల మధ్య సౌహార్దాన్ని పెంపొందించేలా జరిగింది. రంజాన్ మాసం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని పట్నం నరేందర్ రెడ్డి కోరారు.

## TGSRTC -- పరిగి డిపో ప్రత్యేక పుణ్యక్షేత్రల యాత్ర

**వికారాబాద్ జిల్లా పరిగి బస్ డిపో మేనేజర్ కె. కృష్ణమూర్తి**



**పరిగి,మున్సిపల్, మార్చి,12(సమయం న్యూస్) :** 25.03.2026మూడు జ్యోతిర్లింగాలు (కాశి, ఓంకారేశ్వర్, మహాకాళేశ్వర్) మరియు బాసర, ప్రయాగరాజ్, అయోధ్య, లి దర్శనాల కోసం లి7 రోజులు టూర్ ప్యాకేజీని తీసుకురావడం జరిగింది. ప్రయాణ తేదీ / సమయం: పరిగి నుండి యాత్ర ప్రారంభం లి25.03.2026. బుధ వారం ఉదయం 9.00 గంటలకు: సూపర్ లగ్జరీ (36 సీటర్ )సీట్: 2o2

**యాత్ర ముగింపు** : పరిగి చేరుకునే తేది /సమయం: 31.03.2026 మంగళవారం రాత్రి 11:00 గంటలకు ముగుస్తుంది.

**దర్శించు పుణ్యక్షేత్రాలు:**

. 1.బాసర (శ్రీ జ్ఞాన సరస్వతి దేవి దర్శనం)
2.ప్రయాగ్రాజ్ -- త్రివేణి సంగమం (ఉత్తర ప్రదేశ్)
3.కాశి -- వారణాశి (ఉత్తర ప్రదేశ్)
4.అయోధ్య -- (ఉత్తరప్రదేశ్)
5.ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం ( మధ్యప్రదేశ్ )
6.మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగం( మధ్యప్రదేశ్ )

టూర్ ఛార్జీలు:
ఒక్కొక్కరికి కేవలం ₹7,600/- మాత్రమే
భోజనాల ఖర్చులు మీరే పెట్టుకోవాలి
అడ్వాన్స్ బుకింగ్ కోసం సంప్రదించండి: ఫోన్ నంబర్. 75690 65644
ఈ పవిత్ర పుణ్యయాత్రలో పాల్గొని
దేవుని అనుగ్రహానికి పాత్రులు కావాలని
డిపో మేనేజర్ కె. కృష్ణమూర్తి
పరిగి పట్టణ ప్రజలను హృదయపూర్వకంగా కోరుతున్నారు.పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

## ఆకట్టుకున్నచాయా చిత్ర ప్రదర్శన.

- తిలకించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే
- డి పి ఆర్ ఓ శీలం శ్రీనివాస్ ను అభినందించిన
- జిల్లా కలెక్టర్,రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనాయన రావు.





**భూపాల పల్లి మార్చి12( సమయం న్యూస్) :** అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ శీలం. శ్రీనివాసరావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ శ్రీనివాసరావు ను, ఫోటో గ్రాఫర్ రంజిత్ ను, సిబ్బంది పి శ్రీనివాస్ ను, ప్రవీణ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సర పదకొండవ రోజు పరీక్ష ప్రశాంతం.

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్/ పరీక్షకు (96%) మంది విద్యార్థులు హాజరు**

**పెద్దపల్లి, మార్చి-12 ( సమయం న్యూస్) :** జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పదకొండవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.పదకొండవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4999) మంది హాజరు కావాల్సి ఉండగా, (4845)మంది హాజరు కాగా,(154) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**జనగాం మార్చి12( సమయం న్యూస్)** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని పద్మశాలి కల్యాణ మండపం లో గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంలు జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ ఛైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్, జనగామ మునిసిపల్ వైస్ ఛైర్పర్సన్ పర్వతాల భూష, ఘనపూర్ (స్టేషన్) వైస్ ఛైర్పర్సన్ నీల రాజమ్మ, హాజరయ్యి, వందేమాతరం గీతాన్ని, రాష్ట్ర గేయాన్ని ఆలపించి, ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు

# స్థానిక సంస్థల్లోఆదాయ మార్గాలను పెంచుకుని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు .**





**భూపాల పల్లి మార్చి12( సమయం న్యూస్). :** గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాలులో సర్పంచులు, కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విరిగిన వంగిన విద్యుత్తు పోల్స్, విద్యుత్తు వైర్లు, ఇండ్లపై నుండి వెళ్తున్న 11 కెవి విద్యుత్తు వైర్లు గుర్తించి వాటిని తొలగించాలని తెలిపారు. విరిగిన పోల్స్ స్థానంలో నూతన పోల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 99 రోజుల ప్రణాళికలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పంచాయతీలు, మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా తయారు చేయాలని తెలిపారు. వ్యర్ధాలు తొలగించాలని, మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలని తెలిపారు. ప్రజలను ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని, శిక్షణ ద్వారా ఆచరణలో అమలు చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారణకు స్థానిక వనరులు ద్వారా ఆదాయం సమకూర్చుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, 14 నిండి 15 సంవత్సరాలు మధ్య వయస్సున్న బాలికలు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా హెచ్ పివి వాక్సిన్ వేయించాలని తెలిపారు. జిల్లాలోని 2425 మంది బాలికలను గుర్తించామని వారందరు తప్పకుండా వాక్సిన్ తీసుకునే విధంగా అవగహన కల్పించాలని తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మార్చి 6 నుండి జూన్ 12వ తేదీ వరకు శాఖల వారిగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి జాబితా తయారు చేసి ప్రజలకు తెలియ చేయాలని తెలిపారు. ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. గ్రామాలు, పట్టణంలో సర్పంచు లు, చైర్మన్లు ఈ కార్యక్రమాన్ని ఒక మూవ్ మెంట్ లాగా చేసి పరిశుభ్ర గ్రామాలు, పట్టణాలుగా తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల సర్పంచు లకు, మున్సిపల్ చైర్మన్ కు 99 రోజుల కార్యక్రమం షెడ్యూల్ ఇచ్చామని తుచ తప్పక పాటించాలని తెలిపారు. అనంతరం పంచాయతి, మున్సిపల్, వైద్య, పోలీస్, రవాణా, సంక్షేమ శాఖల అధికారులు, వ్యవసాయ, ఎక్సైజ్, విద్యా, యువజన సర్వీసులు క్రీడల శాఖ, అటవీ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, ఎఎస్పీ నరేష్ కుమార్మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన రిజిస్ట్రేషన్ ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలి.

- జిల్లా రవాణా అధికారి

**భూపాల పల్లి మార్చి11( సమయం న్యూస్).:** నూతన వాహనాల శాశ్వత నమోదు కోసం డీలర్ పాయింట్ ద్వారా దరఖాస్తుల సమర్పణకు బదులుగా ఆన్‌లైన్ విధానం అమలు -- ఉత్తర్వులు జారీ.జనవరి 24,2026 నుండి రవాణా శాఖ లో డీలర్ పాయింట్ రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయబడింది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి నాన్-ట్రాన్స్‌పోర్ట్ మోటార్ సైకిళ్లు మరియు మోటార్ కార్లు మొదటి రిజిస్ట్రేషన్ సమయంలో =ూా కార్యాలయాలకు వాహనాన్ని చూపించే అవసరాన్ని తొలగిస్తూ ముందుగా ఉత్తర్వులు జారీ చేయబడిన విషయం తెలిసిందే.ఇప్పటివరకు డీలర్లు ఖీశీతీఎ-20 (ఫైనాన్సియర్ సంతకంతో, అవసరమైతే) మరియు ఇతర పేపర్ ఆధారిత పత్రాలను స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సంబంధిత =ూా కార్యాలయాలకు పంపిస్తున్నారు. అయితే ఈ విధానం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్నట్లు గమనించబడింది.

**ఈ నేపథ్యంలో క్రింది మార్పులను అమలు చేయాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఈ ఆదేశాలు 13-03-2026 నుండి అమల్లోకి వస్తాయి.**

**ముఖ్య నిర్ణయాలు**

1. 13-03-2026 నుండి, డీలర్లు =ూా కార్యాలయాలకు ఖీశీతీఎ-20 మరియు ఇతర పేపర్ పత్రాలను ప్రాప్తంఎంఅఝ్రీ గా సమర్పించే విధానాన్ని పూర్తిగా రద్దు చేయబడింది.
2. ఇకపై డీలర్లు వాహన యజమాని మరియు ఫైనాన్సియర్ (అవసరమైతే) సంతకాలతో కూడిన ఖీశీతీఎ-20 మరియు ఇతర పత్రాల స్కాన్ కాపీలను మాత్రమే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలి.
3. 13-03-2026 తర్వాత జారీ అయ్యే ఉన్న వాహనాలకు పత్రాలు =ూా కార్యాలయాలు స్వీకరించవు.
4. 13-03-2026 కు ముందు ు= పొందిన వాహనాలకు కూడా, డీలర్లు ఖీశీతీఎ-20 మరియు ఇతర పత్రాల స్కాన్ కాపీలు అప్లోడ్ చేసి ఆన్‌లైన్ ద్వారా శాశ్వత రిజిస్ట్రేషన్ పొందే అవకాశం కల్పించబడింది.
5. డీలర్లు అప్లోడ్ చేసే పత్రాల కు పూర్తి బాధ్యత వారిదే. తప్పుడు లేదా నకిలీ పత్రాలు సమర్పించినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి.
6. =ూా కార్యాలయాల్లో అందిన ఆన్‌లైన్ దరఖాస్తులను రెండు పని దినాల్లోపే పరిశీలించి ఆమోదం లేదా రివ్యూ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయబడినాయి. ఆలస్యం జరిగితే కఠిన చర్యలు తీసుకోబడతాయి.
7. డీలర్లు తమ వద్ద 7 రోజులకు మించి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచకూడదు. ఉల్లంఘన జరిగినట్లయితే వారి లాగిన్ నిలిపివేయబడుతుంది మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

అన్ని అధీకృత ఆటోమొబైల్ డీలర్లు పై మార్పులను గమనించి, వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఖీశీతీఎ-20 మరియు ఇతర పత్రాలను కేవలం ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలి.

# అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ దేశవ్యాప్తంగా వేగంగా పురోగమిస్తోంది

**-- ఒక నెలలో మరో 8 స్టేషన్లు పునర్నిర్మాణం, మొత్తం 180కి చేరిక**

**సికింద్రాబాద్ మార్చి12( సమయం న్యూస్) :** భారతీయ రైల్వేలు అమలు చేస్తున్న అమృత్ భారత్ స్కీమ్ ద్వారా దేశవ్యాప్తంగా వేగంగా ముందుకు సాగుతోంది. తాజాగా మరో 8 రైల్వే స్టేషన్లు ఆధునికీకరణతో పునర్నిర్మించబడటంతో, ఈ పథకం కింద పూర్తయిన స్టేషన్ల సంఖ్య 180కి చేరింది.తాజాగా అభివృద్ధి చేయబడిన స్టేషన్లలోకేరళలోని అంగమాలి ఫర్ కలడి, ఫెరోక్, నిలంబూర్ రోడ్, త్రిపునితురమధ్యప్రదేశ్‌లోని చింద్వారాతమిళనాడులోని మంబలంఆంధ్రప్రదేశ్‌లోని నిడదవోలు జంక్షన్

తెలంగాణలోని రామగుండంస్టేషన్లు ఉన్నాయి.ఈ పథకం కింద రైల్వే స్టేషన్లను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. కొత్త స్టేషన్ భవనాలు, షెల్టర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు, విశాలమైన వేచి ఉండే ప్రదేశాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, పార్కింగ్ సదు-పాయాలు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు వంటి అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు.అదేవిధంగా ప్రయాణికులతో పాటు సరుకు రవాణాకు సంబంధించిన సదుపాయాలను కూడా మెరుగుపరుస్తున్నారు. ఈ మార్పులతో రైల్వే ప్రయాణ అనుభవాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఇటీవలి సంవత్సరాల్లో భారతీయ రైల్వేలు తమ ప్రాజెక్టుల అమలులో గణనీయమైన వేగం సాధించాయి. మొత్తం బడ్జెట్ కేటాయింపులో 97 శాతం వినియోగంతో ప్రాజెక్టుల అమలులో సామర్థ్యాన్ని మరింత పెంచుకున్నాయి.ఈ అభివృద్ధి పనులతో దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లు ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకుంటూ, ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగుతున్నాయి.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను వీక్షించిన జిల్లా కలెక్టర్



**హన్మకొండ: మార్చి12( సమయం న్యూస్). :** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి తిలకించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ముఖ్యంగా పారిశుద్ధ్యం మరియు ఇతర థీమ్లపై జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ఈ ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ శాఖల ద్వారా అమలు చేసిన పనులు, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని చిత్రాల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రదర్శనలోని చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించడంలో ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**హన్మకొండ: మార్చి12( సమయం న్యూస్).** హనుమకొండ జిల్లాలో వేసవి దృష్టిలో ఉంచుకొని పశువులను గాలికుంటు వైరస్ వ్యాధి నుంచి రక్షించేందుకు ప్రతి రైతు తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి సూచించారు.గురువారం హనుమకొండ జిల్లా వడ్డేపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ వైరస్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు 2019 నుంచి ప్రతి ఆరు నెలలకు ఒకసారి పశువులకు టీకాలు వేయడం జరుగుతోందన్నారు. అన్ని పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు.రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాలు అధికంగా రావాలనే ఉద్దేశంతో తెలియని ఇంజెక్షన్లు ఇవ్వకుండా జాగ్రత్తపడాలని సూచించారు. స్వచ్ఛమైన పాలను ఉత్పత్తి చేసేలా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడపత్రికలు మరియు కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రతి గ్రామంలో గోడలకు గోడపత్రికలను అంటించి, కరపత్రాలను రైతులకు పంపిణీ చేసి టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు అధిక జ్వరం రావడం, నోటిలో మరియు కాళ్ల మధ్య పుండ్లు ఏర్పడటం వల్ల పశువులు మేత మేయలేక బలహీనపడతాయని తెలిపారు. దీని వల్ల పాల దిగుబడి తగ్గి రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని చెప్పారు.మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువైద్య సిబ్బంది పశువులకు ఉచితంగా టీకాలు వేస్తారని తెలిపారు. మూడు నెలలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకా వేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా సహాయ సంచాలకులు డాక్టర్ సత్య రెడ్డి మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి, పశు పోషణ, దూడల సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు, వడ్డేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఇతర పశువైద్య సిబ్బంది, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్సీసీకి బిగ్ షాక్

## కీలక ప్లేయర్ దూరం

### గాయం నుంచి కోలుకోని స్టార్ పేసర్ జాష్ హేజిల్‌వుడ్..

### ఇంకా ఫిజియో పర్యవేక్షణలోనే బౌలర్..

**బెంగళూరు:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లోనే ప్రారంభం కానుంది. మార్చి 28 నుంచి మొదలవ్వనున్న ఈ 19వ సీజన్ కోసం అన్ని జట్లు సిద్ధమవుతున్నాయి. అయితే.. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో మాత్రం ఒక ఆందోళనకరమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ఆ జట్టు ప్రధాన బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సమస్యలు బెంగళూరు అభిమానులను కలవరపెడుతున్నాయి.

#### గత సీజన్ హీరో ఇప్పుడు సందేహంలో..

దశాబ్దాల నిరీక్షణ తర్వాత 2025లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న ఆర్సీబీ విజయంలో జోష్ హేజిల్‌వుడ్ కీలక పాత్ర పోషించారు. గతేడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడమే కాకుండా... పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుతమైన బౌలింగ్‌తో జట్టును విజేతగా నిలిపారు. అటువంటి కీలక బౌలర్ ఇప్పుడు గాయం కారణంగా జట్టుకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. యాషెస్ సిరీస్, భారత్‌తో జరిగిన టీ20 సిరీస్‌లకు దూరమైన హేజిల్‌వుడ్.. ప్రస్తుతం ఫిజియోల పర్యవేక్షణలో కోలుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే.. ఆయన ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌ను సాధించలేదని సమాచారం. మార్చి 28 నాటికి ఆయన మైదానంలోకి దిగే అవకాశం ప్రస్తుతం 50-50 శాతంగానే ఉందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ హేజిల్‌వుడ్ ఐపీఎల్ 2026 ప్రారంభానికి అందుబాటులో లేకపోతే.. అది ఆర్సీబీ బౌలింగ్ విభాగంపై పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. టైటిల్ డిఫెండింగ్ లక్ష్యంతో బరిలోకి దిగుతున్న బెంగళూరు జట్టుకు.. ఈ స్టార్ పేసర్ గాయం పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. హేజిల్‌వుడ్ త్వరగా కోలుకోవాలని ఆర్సీబీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# రాహుల్ ద్రావిడ్‌కు అరుదైన గౌరవం

### బీసీసీఐ ప్రతిష్ఠాత్మక సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం



- భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు ఈ ఏడాది సంవత్సరపు ఉత్తమ క్రికెటర్ పురస్కారం
- యువ క్రికెటర్ ఆయుష్ మాత్రేకు దేశీయ పరిమిత ఓవర్ల క్రికెట్లో ఉత్తమ ఆల్‌రౌండర్‌గా లాలా అమర్‌నాథ్ పురస్కారం
- మిథాలీ రాజ్ కు కూడా జీవిత సాఫల్య తరహా పురస్కారం
- దేశీయ క్రికెట్లో ఉత్తమ సంఘంగా ముంబై క్రికెట్ సంఘం..

**ఢిల్లీ:** భారత మాజీ క్రికెటర్, మాజీ టీమిండియా కోచ్, లెజెండరీ ఆటగాళ్లలో ఒక్కరైనా రాహుల్ ద్రావిడ్ కు బీసీసీఐ వార్షిక నమన్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన కోల్ సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 15న ఢిల్లీలో జరగనుంది. ఇదే కార్యక్రమంలో భారత టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇవ్వనున్నారు. అందిన నివేదిక ప్రకారం.. ముంబైకి చెందిన యువ క్రికెటర్ 'ఆయుష్ మాత్రే'కు దేశీయ పరిమిత ఓవర్ల క్రికెట్లో ఉత్తమ ఆల్‌రౌండర్‌గా 'లాలా అమర్‌నాథ్' అవార్డు ప్రదానం చేయనున్నారు. ఇటీవల ఐసీసీ నిర్వహించిన అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌లో జింబాబ్వే అండ్‌నమీబియాలో జరిగిన టోర్నీలో భారత్ అండర్-19 జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్‌గా గుర్తింపు పొందాడు. మరోవైపు.. భారత మాజీ మహిళా జట్టు కెప్టెన్ "మిథాలీ రాజ్" కు కూడా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ తరహా అవార్డు ఇవ్వాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. అలాగే దేశీయ క్రికెట్లో ఉత్తమ క్రికెట్ అసోసియేషన్‌గా "ముంబై క్రికెట్ అసోసియేషన్" ను సత్కరించనున్నారు. రాహుల్ ద్రవిడ్ భారత క్రికెట్‌కు చేసిన సేవల కారణంగా ఈ అత్యున్నత అవార్డుకు అర్హుడిగా నిలిచారు. 2012లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత ఆయన నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ గా, భారత అండర్-19 జట్టు కోచ్ గా, తర్వాత భారత సీనియర్ జట్టు హెడ్ కోచ్ గా సేవలందించారు. బ్యాటింగ్‌లో భారత్ కు "ది వాల్" గా నిలిచారు. టెస్ట్ క్రికెట్లో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌లలో ఒకరిగా గుర్తింపు పొందిన ద్రవిడ్.. టెస్ట్ మ్యాచ్‌లలో 13,288 పరుగులు, వన్డేల్లో 10,889 పరుగులు సాధించారు. రిటైర్మెంట్ తర్వాత కొంతకాలం కామెంటేటర్‌గా పనిచేసిన ఆయన.. ఆ తర్వాత కోచింగ్ బాధ్యతలు చేపట్టారు. ఆయన కోచ్ గా ఉన్న సమయంలో భారత్ ఐసీసీ టోర్నీల్లో మంచి ప్రదర్శన చేసింది. ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా.. 2024లో జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ను కూడా గెలుచుకుంది. ఇక శుభ్‌మన్ గిల్ విషయానికి వస్తే.. ఇంగ్లండ్ పై జరిగిన టెస్ట్ సిరీస్‌లో తొలి సారి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి జట్టును అద్భుతంగా నడిపించాడు. ఆ సిరీస్ లో 700కు పైగా పరుగులు సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. దీంతో అతడికి ఈ ఏడాది 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కనుంది.





# గంభీర్-అగార్కర్ మధ్య విభేదాలు

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలిచి.. పొట్టి కప్ కైవసం చేసుకుంది. ప్రస్తుతం ప్లేయర్స్ అందరూ ఇళ్లకు చేరుకొని వరల్డ్ కప్ విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సమయంలో టీమిండియా గురించి ఓ ఆసక్తికర న్యూస్ బయటికొచ్చింది. టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపిక సందర్భంగా కీలక చర్చలు జరిగాయని సమాచారం. ముఖ్యంగా యువ బ్యాటర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంపిక విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రిపోర్టుల ప్రకారం.. 2026 టీ20 వరల్డ్ కప్ జట్టులో శుభ్‌మన్ గిల్‌ను తప్పనిసరిగా చేర్చాలని కోచ్ గౌతమ్ గంభీర్ భావించాడు. అతని టెక్నికల్ క్లాస్, స్థిరమైన బ్యాటింగ్ టీమ్‌కు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడట. అయితే జట్టు కాంబినేషన్ విషయంలో సెలెక్టర్ అజిత్ అగర్కర్ తన నిర్ణయంను మార్చుకోలేదట. టీ20 ఫార్మాట్‌లో దూకుడైన ఆటగాళ్లు జట్టుకు మరింత ఉపయోగపడతారని అగార్కర్ భావించాడట. అందుకే సెలెక్టర్లు ఇషాన్ కిషన్, రింకూ సింగ్ వంటి హిట్టర్లను జట్టులోకి ఎంపిక చేయడానికే ప్రాధాన్యం ఇచ్చారట. సెలెక్టర్ల అభిప్రాయం ప్రకారం శుభ్‌మన్ గిల్ మంచి ఆటగాడే అయినప్పటికీ.. 2026 టీ20 వరల్డ్ కప్ జట్టులో ప్రతి ఆటగాడికి ప్రత్యేక పాత్ర అవసరమని భావించారు. ఆ కారణంగానే గిల్ ఈసారి జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడని సమాచారం. మెగా టోర్నీ ముందు గిల్ ఫామ్ కోల్పోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామాలు భారత క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గౌతమ్ గంభీర్-అజిత్ అగార్కర్ మధ్య జరిగిన ఈ చర్చ.. టీమ్ సెలక్షన్‌లో ఎంతగా ఆలోచనలు ఉంటాయో స్పష్టంగా తెలుస్తోంది. భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవడంతో.. అగార్కర్ నిర్ణయం సరైందే అని ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత మహిళల హాకీ జట్టు

### టైటిల్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీమ్ ఇండియా

**ఇటలీ డిఫెన్స్‌ను ఛేదించేందుకు ప్రత్యేక వ్యూహాలు ● ఫైనల్ చేరేందుకు కీలక పోరు**




**ఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శిస్తూ ఇప్పటికే ప్రపంచకప్‌లో తమ బెర్త్‌ను ఖరారు చేసుకున్న భారత్, ఇప్పుడు తమ తదుపరి లక్ష్యమైన టైటిల్ విజయంపై కన్నేసింది. ఈ టోర్నమెంట్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత్, సెమీఫైనల్‌కు చేరడం ద్వారా ప్రపంచకప్‌కు అర్హత సాధించాలన్న మొదటి లక్ష్యాన్ని చేరుకుంది. అయితే, కేవలం అర్హతతోనే సంతృప్తి చెందకుండా, చాంపియన్లుగా నిలవాలన్న పట్టుదలతో ఆటగాళ్లు ఉన్నారు. సెమీఫైనల్‌లో బలమైన ఇటలీని ఎదుర్కోవడం భారత జట్టుకు అసలైన పరీక్ష కానుంది. ఫైనల్‌కు చేరాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు అనివార్యం. సెమీఫైనల్ వంటి కీలక మ్యాచ్‌కు ముందు జట్టు వ్యూహాలపై కోచ్, ప్లేయర్లు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యర్థి జట్టు ఇటలీ డిఫెన్స్‌ను ఎలా ఛేదించాలనే దానిపై పక్కా ప్రణాళికలతో కసరత్తు చేస్తున్నారు. జట్టులో ఉన్న యువ రక్తం , అనుభవజ్ఞుల కలయిక భారత్‌కు ప్రధాన బలంగా మారింది. వరుస విజయాలు అందించిన జోష్‌తో ఉన్న భారత జట్టు, ఇటలీని ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లాలని గట్టి నిర్ణయంతో ఉంది. ఈ కీలక పోరు కోసం క్రీడా అభిమానులు కూడా భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు.

# సన్‌రైజర్స్ జట్టులో పాకిస్థాన్ స్పిన్నర్

**ఢిల్లీ:** సన్‌రైజర్స్ జట్టులో దాయాది మిస్టరీ స్పిన్నర్‌కు చోటు దక్కింది. గురువారం జరిగిన ది హండ్రెడ్ వేలంలో అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొన్నది. పొట్టి క్రికెట్‌లో భారత ఫ్రాంచైజీలు పాకిస్థాన్ ఆటగాళ్లను కొనడం మానేసి చాలా రోజులైంది. ఐపీఎల్ ఆరంభంలో కొందరికి అవకాశాలిచ్చినా ఆ తర్వాత మాత్రం పాక్ ఆటగాళ్లకు నో ఎంట్రీ బోర్డు పెట్టింది బీసీసీఐ. అలాంటిది ఇప్పుడు సన్‌రైజర్స్ జట్టులో దాయాది మిస్టరీ స్పిన్నర్‌కు చోటు దక్కింది. గురువారం జరిగిన ది హండ్రెడ్ వేలంలో అబ్రార్ అహ్మద్ ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొన్నది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ విదేశీ లీగ్స్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ వేదికగా జరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ ఇటీవలే ఆరెంజ్ ఆర్మీకి ఒక జట్టును కొన్నది. ఆ టీమ్ పేరు సన్‌రైజర్స్ లీడ్స్. తాజా వేలంలోపాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను కావ్య మారన్ బృందం కొన్నది. తనను కొనుగోలు చేయడం పట్ల అబ్రార్ సంతోషం వ్యక్తం చేశాడు. 'నన్ను తీసుకున్నందుకు సన్‌రైజర్స్ లీడ్స్‌కు ధన్యవాదాలు. నాపై నమ్మకం ఉంచినందుకు కావ్య మారన్‌కు కృతజ్ఞతలు. సన్‌రైజర్స్ జట్టు ఈ ఏడాది ది హండ్రెడ్ ట్రోఫీ గెలవడంలో నా వంతు పాత్ర పోషిస్తాను' అని అబ్రార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. సన్‌రైజర్స్ లీడ్స్ వేలంలో అబ్రార్‌ను లక్షా తొంభై వేల యూరోలకు (190,000) భారతీయ కరెన్సీలో రూ. 2.34 కోట్లకు దక్కించుకుంది.






# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్



ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్ట్స్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.



I request all media platforms, influencers, and individuals who are circulating this content or related narratives to remove them immediately. You have 24 hours from the time of this statement to do so.

Failing this, starting tomorrow, appropriate legal action will be initiated - including the issuance of legal notices to individuals, influencers, digital platforms, or media organizations involved in the continued circulation of defamatory or privacy-violating content, in accordance with applicable law.

This step is not taken lightly, but it has become necessary.

ಇಲ್ಲಿ ತನಕ ನನಗೆ ತುಂಬಾ ಜನ ಪ್ರೀತಿಯಿಂದ ಸಪೋರ್ಟ್ ಮಾಡಿದ್ದೀರ. ಅವರೆಲ್ಲರಿಗೂ ತುಂಬು ಹೃದಯದ ಧನ್ಯವಾದಗಳು.

ಒಂದ್ ಮಾತು ಈ ಸಮಯದಲ್ಲಿ ಹೇಳಲೇಬೇಕು ಅನ್ನಿಸಿದೆ - ಬೇಕಂತ ನಮ್ಮ ಖಾಸಗಿ ಜೀವನದ ಬಗ್ಗೆ ಬೈಕೊಂಡ್ ಮಾತ್ನಾಡೋ ಜನ, ಒಂದ್ ಅರ್ಥ ಮಾಡ್ಕೋಬೇಕು - ಅವರೆಲ್ಲ ನನ್ನ ಜೀವನ ಹೇಗಿರಬೇಕು ಅಂತ ನಿರ್ಧಾರ ಮಾಡಕ್ಕಾಗತ್ತಾ? ನಮ್ ಜೀವನ ನಮ್ಮದಲ್ವಾ? ನಮ್ ನಿರ್ಧಾರ ನಾವೇ ತೊಗೋಬೇಕು ಮತ್ತೆ ತೊಗೋತೀವಿ ಕೂಡ.

Thankyou,
Much love.

## ఇప్పటిదాకా భరించా..

### ఇక సహించేది లేదు: రష్మిక హెచ్చరిక!

తనపై గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న వ్యక్తిగత దాడులు, అసత్య ప్రచారాలపై సినీ నటి రష్మిక మందన్న ఎట్టకేలకు మౌనాన్ని వీడారు. సోషల్ మీడియా వేదికగా తనను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్న వారిపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు విమర్శలు సహజమేనని ఇప్పటిదాకా ఓపిక పట్టానని, కానీ తాజాగా జరిగిన పరిణామాలు గీత దాటాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా గతంలో జరిగిన ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేసి, సందర్భం లేకుండా వాడుతూ వివాదాలు సృష్టించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా రష్మిక తల్లి సుమన్ మందన్నకు సంబంధించిన ఒక ఆడియో క్లిప్ లీక్ అవ్వడం సినీ వర్గాల్లో సంచలనంగా మారింది. రష్మిక, రక్షిత్ శెట్టిల మధ్య విభేదాలకు ప్రధాన కారణం ఆమె కెరీర్ అని, పెళ్లి తర్వాత నటనకు స్వస్తి చెప్పాలని రక్షిత్ కుటుంబం ఒత్తిడి తెచ్చినట్లు ఆ ఆడియోలో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా 'గీత గోవిందం' సినిమాలోని కొన్ని దృశ్యాల పట్ల రక్షిత్ అసంతృప్తి వ్యక్తం చేశారని, సినిమాలు మానేస్తున్నట్లు రష్మిక బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన రష్మిక, తన కుటుంబ సభ్యులను, స్నేహితులను ఈ వివాదాల్లోకి లాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వ్యూస్ కోసం ద్వేషాన్ని పెంచేలా ప్రవర్తిస్తున్న మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు వెంటనే సదరు కంటెంట్ ను తొలగించాలని రష్మిక డిమాండ్ చేశారు. ఈ ప్రకటన చేసిన 24 గంటల్లోగా ఆ సమాచారాన్ని తొలగించకపోతే రేపటి నుండి చట్టపరమైన చర్యలు చేపడతామని, బాధ్యులకు లీగల్ నోటీసులు పంపుతామని ఆమె హెచ్చరించారు. తన జీవితం ఎలా ఉండాలో నిర్ణయించే అధికారం ఇతరులకు లేదని, తన నిర్ణయాలు నేనే తీసుకుంటానని కన్నడ భాషలో ఇచ్చిన సందేశం ద్వారా ఆమె స్పష్టం చేశారు.

# వృషకర్మ కోసం నాగచైతన్య కసరత్తులు

యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానుల్గు ÷ర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.







## సినిమాను మించిన ట్విస్టులు..

### ముగిసిన హన్సిక వైవాహిక బంధం

టాలీవుడ్ 'దేశముదురు' హన్సిక మోత్వాని వైవాహిక జీవితం మరోసారి వార్తల్లో నిలిచింది. గత కొంతకాలంగా భర్త సోహైల్ కతూరియాతో విడివిడిగా ఉంటున్న ఆమె, తాజాగా కోర్టు ద్వారా అధికారికంగా విడాకులు తీసుకున్నట్లు సమాచారం. ఎన్నో ట్విస్టులు, టర్నుల మధ్య జరిగిన వీరి ప్రేమ వివాహం కేవలం రెండేళ్లకే ముగిసిపోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తెలుగులో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన హన్సిక, ఆ తర్వాత బాలీవుడ్‌కు మకాం మార్చి అక్కడే తన వ్యాపార భాగస్వామి అయిన సోహైల్‌ను ప్రేమించి పెళ్లాడింది. మొదటి భార్యతో సోహైల్ విడిపోయిన తర్వాత, హన్సిక అతనితో ప్రేమలో పడి 2022లో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. తన స్నేహితురాలి మాజీ భర్తను పెళ్లి చేసుకుంటున్నారన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తినప్పటికీ, హన్సిక వాటన్నింటినీ తట్టుకుని ముందుకు సాగారు. అయితే, పెళ్లయిన కొద్ది కాలానికే వీరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. గత రెండేళ్లుగా వీరిద్దరూ దూరంగా ఉంటున్నారని, రాజీ ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరికి న్యాయస్థానం ద్వారా విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భారీ అంచనాలతో ప్రారంభమైన ఈ వైవాహిక బంధం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం అభిమానులను విస్మయానికి గురిచేసింది. ప్రస్తుతం హన్సిక తన సినీ కెరీర్‌పై దృష్టి సారించినట్లు సమాచారం.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**